




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శనివారం,
మే 3, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-





## అమరావతి అంటే ఒకనగరం కాదు..

# ఒక శక్తి

- చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతోంది
- స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకం
- 60వేలకోట్ల పనులకు శంకుస్థపానలు
- ఇవన్నీ ఎపి ప్రగతికి..వికసిత్ భారత్‌కు పునాదులు
- అన్ని రంగాల్లో అమరావతి
- అద్భుత నరగంగా ఆవిర్భవిస్తుంది
- చంద్రబాబు విజనరీ నేత..ఉమ్మడి ఎపిలో ఐటికి పెద్దపీట
- అమరావతికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ
- అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ ప్రసంగం

2లో

# అమెరికాకు రూటు మారుతోంది

## ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ

## పాకిస్థాన్ ఆంక్షల నేపథ్యంలో ఎయిరిండియా



**దిల్లీ:** దిల్లీ నుంచి ఉత్తర అమెరికా నగరాలకు వెళ్లే విమానాలకు, ప్రత్యామ్నాయ మార్గాలను ఎయిరిండియా అన్వేషిస్తోంది. మనదేశంలోనే దిల్లీ నుంచి మరో నగరానికి వచ్చి.. అక్కడ నుంచి అమెరికాకు బయలుదేరే అవకాశాలనూ పరిశీలిస్తోంది. తద్వారా పాకిస్థాన్ గగనతల ఆంక్షల వల్ల, అధిక దూరం ప్రయాణించేందుకు అవుతున్న వ్యయ భారాన్ని తగ్గించుకోవాలని చూస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం వారానికి 71 విమానాలను ఉత్తర అమెరికాకు ఎయిరిండియా నిర్వహిస్తోంది. అందులో 54 సర్వీసులు దిల్లీ నుంచే వెళ్తున్నాయి. 'ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషిస్తున్నాం. విదేశీ టెక్-స్టాప్స్ సంఖ్య తగ్గించడం, మరిన్ని నాన్-స్టాప్ సర్వీసులను త్వరలోనే పెంచుతామ'ని ఎయిరిండియా ఎండీ, సీఈఓ తమ సిబ్బందికి పంపిన సమాచారంలో పేర్కొన్నారు. పాకిస్థాన్ గగనతల మూసివేత వల్ల దిల్లీ సహా ఉత్తర భారత నగరాల నుంచి అమెరికా వెళ్లే విమానాలన్నీ అరేబియా సముద్రం మీదుగా, సుదీర్ఘ మార్గాల్లో వెళ్తున్నాయి. ఇందువల్ల ప్రయాణ సమయం, వ్యయాలు అధికమవుతున్నాయి. ఇలా పరిశీలిస్తోంది..: దిల్లీ నుంచి అమెరికా వెళ్లే విమానాలకు.. ముంబయి లేదా అహ్మదాబాద్‌ను టెక్నికల్ స్టాప్‌గా తీసుకోవడం ద్వారా ఐరోపా నగరాల్లో ఆపాల్సిన అవసరం లేకుండా చూసుకోవాలని ఎయిరిండియా భావిస్తున్నట్లు సమాచారం. ఎంత నష్టమంటే..: పాకిస్థాన్ గగనతల మూసివేత వల్ల ఏడాదికి 600 మిలియన్ డాలర్ల (సుమారు రూ.5,200 కోట్ల) అదనపు వ్యయాలు కావొచ్చని ఎయిరిండియా అంచనా వేసినట్లు ఆ వర్గాలు చెబుతున్నాయి. మొత్తం మీద

మిగతా 2లో



# కాంగ్రెస్ రంగు తేలిపోయింది

## ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

## బిజెపితో రాష్ట్రానికి ఒరిగిందేమీ లేదు

### హరీష్ సమక్షంలో పలువురు బిజెపి కార్యకర్తల చేరిక

**సంగారెడ్డి:** పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారిందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు చెప్పారు. ప్రజలకు కాంగ్రెస్ మోసం తెలిసిపోయిందని, రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం అవుతుందని చెప్పారు. ఇకపోతే భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణను పూర్తిగా విస్మరించిందని హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాన అభివృద్ధిని ఆ పార్టీ పూర్తిగా విస్మరించిందన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా తెలంగాణకు ఒరిగిందేమీ లేదన్నారు. జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు భాజపా నేతలు, కార్యకర్తలు ఆయన సమక్షంలో భారాసలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణకు భాజపా అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైనా విమర్శలు గుప్పించారు. భారాస మొదలుపెట్టిన బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టుల నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పక్కనపెట్టి జహీరాబాద్ నియోజకవర్గానికి

మిగతా 2లో

# నత్తనడకన ఉప్పల్ ఫ్లై ఓవర్

## భూసేకరణలో ఆలస్యంతో పనుల్లో జాప్యం

## అధికారులను మందలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్:** ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన భూ సేకరణ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలపై కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి అధికారులను ఆరా తీశారు. ప్రజల ప్రయాణ సౌలభ్యం కోసం ప్రాధాన్యతతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉప్పల్-ఘట్ కేసర్ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం భూమి సేకరణలో ఆలస్యం పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సీరియస్ అయ్యారు. లక్షలాది ప్రయాణికుల రాకపోకలకు ఉపయోగపడే ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న

మిగతా 2లో





# కులగణన సర్వేలో రేవంత్ విజయం సాధించారు

## దీనిని జీర్ణించుకోలేకే కిషన్ రెడ్డి విమర్శలు: జగ్గారెడ్డి

**హైదరాబాద్:** కులగణన విషయంలో తెలంగాణ బీజేపీ నేతలకు నిద్ర పట్టడం లేదని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. అసెంబ్లీలో జరిగిన చర్చలో బీజేపీ, సీపీఐ, బీఆర్ఎస్ కూడా పాల్గొన్నట్లు- తెలిపారు. క్షేత్ర స్థాయికి సర్వే వెళ్ళిందని.. కిషన్ రెడ్డి ఈ విషయం తెలుసుకోవాలన్నారు. ఇంటింటికి అధికారులు వెళ్లి సర్వే చేశారన్నారు. కుల గణనపై

మిగతా 2లో

# ఎసిబి కస్టడీకి మాజీ ఈఎన్‌సి హరిరామ్

## అవకతవకలపై కూపీ లాగనున్న ఎసిబి

**హైదరాబాద్:** కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అవకతవకల కేసులో చంచల్ గూడ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న ఈఎన్‌సి భూక్య హరిరామ్ ను ఏసీబీ అధికారులు ఐదు రోజులకస్టడీకి తీసుకున్నారు. ఈ నెల 6వ తేదీ వరకు హరి రామ్‌ను ఏసీబీ అధికారులు విచారించనున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో హరి రామ్ కీలకంగా వ్యవహరించారు. ఆయనను రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే విధుల నుంచి సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టు ఇంజినీరింగ్ చీఫ్ ఈఎన్‌సీ

మిగతా 2లో





# బిసిల గురించి కిషన్ రెడ్డికేం తెలుసు



## మాపై విమర్శలు చేస్తే సహించం

## విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే దానం

## తెలంగాణ ముమ్మాటికీ రోల్ మోడల్ అన్న బీర్ల అయిలయ్య

**హైదరాబాద్:** కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి బీసీల గురించి ఏమి తెలుసని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో దానం నాగేందర్ మాట్లాడారు. బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కిషన్‌రెడ్డికి లేదని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కులగణన ఎక్కడ చేయలేదని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణని రోల్ మోడల్‌గా తీసుకొమ్మన్నారని చెప్పారు. బీసీలం అల్ప సంతోషులమని అన్నారు. విమర్శలు ప్రతి విమర్శలు వల్ల సాధించేది ఏమీ లేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. ఇకపోతే దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో కులగణన చేసి రోల్ మోడల్‌గా నిలిచామని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సీఎల్పీ మీడియా పాయింట్‌లో బీర్ల ఐలయ్య మాట్లాడారు. సాహసోపేత నిర్ణయాలతో దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. జనగణనలో కులగణన చేస్తామన్న మోదీ కేబినెట్‌కి ధన్యవాదాలు తెలిపారు. దేశం అంత బీసీలకి న్యాయం జరగాలని అన్నారు. ఇక్కడ ఉన్న బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారని అన్నారు. గతంలో రాహుల్ గాంధీ పాదయాత్రలో ప్రజల సమస్యలు చూసి కులగణన జరగాలని పోరాడారని చెప్పారు. తెలంగాణలో కులగణన రాహుల్ గాంధీ

మిగతా 2లో

# కార్మిక - కర్షక వ్యవస్థలు బాగుంటేనే దేశం బాగుంటుంది

## ఎల్ఐసి ఎఒఐ అధ్యక్షులు ఆమందు రాజ్ కుమార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 2 : దేశంలో కార్మిక – కర్షక వ్యవస్థలు బాగు పడితేనే దేశం బాగు పడుతుందని ఎల్ఐసి ఎఒఐ అధ్యక్షులు ఆమందు రాజ్ కుమార్ అన్నారు. ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎల్. ఐ.సి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ అఫ్ ఇండియా జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో గురు వారం జగిత్యాల పట్టణంలోని భారతీయ జీవిత భీమా సంస్థ కార్యాలయం ఎదుట కార్మిక జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఎఒఐ అధ్యక్షులు ఆమందు రాజ్ కుమార్ మాట్లాడారు. ఈ దేశ, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను, రైతులను (కర్షకులను) ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికీ అనేక కార్యాలయాలలో కార్మికులు కాంట్రాక్ట్ ఉద్యోగులుగా, దినసరి వేతన కూలీలుగా పని చేస్తున్నారని వివరించారు. వారందరినీ పర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వాలదేనని అన్నారు. ప్రస్తుత ఉద్యోగులతో పాటు ఎల్.ఐ.సి.ఏజెంట్లకు సైతం పెన్షన్ విధానం ప్రవేశ పెట్టాలని ఆయన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. ఏజెంట్ల సమస్యల పరిష్కారం కోసం ఎల్ఐసి ఎఒఐ సంస్థ సి.ఐ.టి.యు. కు అనుబంధంగా ఎంతో కృషి చేస్తుందని వివరించారు. జెండా ఆవిష్కరణలో పలు రకాల నినాదాలు చేస్తూ ప్రపంచ కార్మిక దినోత్సవం వర్ధిల్లాలని కోరారు. పలువురు వక్తలు మాట్లాడుతూ కార్మిక వ్యవస్థ, శ్రమ దోపిడీ, ప్రభుత్వాల పాలనా విధానం పై, సంక్షేమ పథకాల అమలుపై భిన్నాభిప్రాయాలు వెలిబుచ్చారు. సెంటీరియన్, హాఫ్ సెంచరియన్ ఏజెంట్లను, సంఘం సేవకులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. అనంతరం స్వీట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రేగొండ లక్ష్మి కాంతం, కోశాధికారి మహంకాళి ప్రభాకర్, ఉపాధ్యక్షులు రౌతు నర్సయ్య, ముఖ్య సలహాదారు ఏనుగు గంగారెడ్డి, సహాలహా దారులు, తెలంగాణ జన సమితి



జగిత్యాల జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి, కాసారపు లక్ష్మీ నారాయణ, జెల్దా అశోక్, చిలుక లక్ష్మీ నారాయణ, పుల్కం జలపతి, గొల్లపల్లి రాజేశం, ఏనుగు ఆనందరెడ్డి, తాటికొండ వినయ్, వీరబత్తిని శ్రీనివాస్, నిజాం నాగరాజు, గాజుల శ్రీనివాస్, మిఠాయి శ్రీనివాస్, రాజు, లక్ష్మణ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బిజేపి నాయకులది పేర్ల కోసం ఆరాటం.... అభివృద్ధికీ ఆటంకం..

### చిల్లర రాజకీయాలకు తెరలేపిన బిజేపి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి

### బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటిక రెడ్డి అరవింద్ రెడ్డి ధ్వజం

ఎల్బీనగర్, 2 మే : ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి కృషి వల్ల 1.95 కోట్ల నిధులతో ఎన్జీవోస్ కాలనీ లైబ్రరీ గ్రౌండులో గ్రంథాలయం నిర్మాణం కోసం మంజూరు అయినట్లు బియన్ రెడ్డి నగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటిక రెడ్డి అరవింద రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బి.ఎన్.రెడ్డి నగర్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రంధాలయ భవన నిర్మాణం కోసం గురువారం ఉదయం 10 గంటలకు శంఖుస్థాపన కార్యక్రమం చేసి ప్రారంభిస్తే అక్కడ ఏ మాత్రం కూడా ప్రతిఘటించకుండా టెంకాయ కోట్టి, ఫోటోలు దిగిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అప్పుడు ఎందుకు స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. సాయంత్రం ఆ శిలాఫలకంలో వారి మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ పేరు చిన్న అక్షరాలతో పెట్టారనే నెపంతో పథకం ప్రకారం వాళ్ళ అనుచరవర్గాన్ని తీసుకెళ్ళి సదరు శంఖుస్థాపన శిలాఫలకాన్ని కూలగొట్టడం డివిజన్ ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసిందని అన్నారు. ఎన్నో రోజులుగా ఈ పనులకు ఆటంకాలు కలిగిస్తూ వస్తున్న ఎట్టకేలకు పనులు ప్రారంభం అయితే ఓర్వలేక మరోసారి పనులకు ఆటంకం కలిగించేటట్టు చేస్తున్న ఈ హేయమైన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు . అసలు వీళ్ళకు కావాల్సింది శిలాఫలకాల పైన పేర్లు కావాలా అభివృద్ధి కావాలా అని నిలదీశారు.గత నెల మంత్రి శ్రీధర్ బాబు కొన్ని పనులకు ప్రారంభించడానికి ఎల్బి నగర్ కి వచ్చి ఆ శిలాఫలకాలలో స్థానిక ఎమ్మెల్యే పేరు కూడా కింద చిన్న అక్షరాలతో ఎక్కడో ఉంది అయినా కాని మంచి మనస్సుతో కలిసిపోయి మంచి వాతావరణంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సహకరించలేదా అని గుర్తు చేశారు. చదువు సంస్కారం ఉన్నవాడు ఎవరూ ఇలాంటి పని చేయరని, హుందాగా వ్యవహరిస్తారని అరవింద్ రెడ్డి పేర్కొన్నారు. ఇలాంటి వీధి రౌడిల వ్యవహారం వలన బిఎన్ రెడ్డి నగర్ డివిజన్ ప్రజలు సిగ్గుతో తల దించు కుంటున్నారని అరవింద్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. డివిజన్ పరువు బజారుపాలు చేసిన కార్పోరేటర్ లచ్చిరెడ్డి ఈ పదవికి అనర్హుడని, వెంటనే తన పదవికి రాజినామా చేసి,



ప్రాయశ్చిత్తంగా బహిరంగంగా, బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్పొరేటర్ లచ్చిరెడ్డికి ఎలాంటి మర్యాద లేకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రుల పేర్లు ఉన్న శిలాఫలకాన్ని పలగొట్టడం దుర్మార్గమన్నారు. ఆయన పగులగొట్టింది ఒక్క శిలాఫలకాన్నే కాదని, ఎల్బి నగర్ నియోజకవర్గం 6 లక్షల ఓటర్ల మనోభావాలను కించపరచాడని ఆరోపించారు. అధికార పార్టీకి చెందిన ఎల్బీనగర్ ఇన్చార్జి మధుయాష్కి గౌడ్ స్పందించి తక్షణమే సదరు కార్పోరేటర్ పై ప్రభుత్వ ఆస్తి ధ్వంసం నేరం కింద నాన్ బేయిలబుల్ సెక్షన్ కింద ఎఫ్ఐఆర్ నమోదు చేయించే విధంగా ప్రభుత్వాన్ని కోరాలని అరవింద్ రెడ్డి సూచించారు. లేదంటే ఎల్బీనగర్ లో కాంగ్రెస్, బిజేపి కార్పోరేటర్ల మధ్య ఉన్న సంబంధం నిజమని, మీ ప్రోత్సాహం, ప్రోత్భలంతోనే ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు అందరు అందరూ భావించాల్సి వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు వనస్థలిపురం డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు చింతల రవికుమార్, అనిల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## మధుసూధన్ కుటుంబానికి
# మంచు విష్ణు బాసట

### కటుఉంబ సభ్యులను కలసి ఓదార్పు

### పిల్లల చదువు బాధ్యతలు తీసుకుంటానని వెల్లడి

**నెల్లూరు:** నెల్లూరు జిల్లా కావలిలోని కుమ్మరి వీధికి చెందిన సోమిశెట్టి మధుసూదన్ రావు, ఇటీవల పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడిలో దురదృష్టవశాత్తూ ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ విషాద సంఘటన తర్వాత, మధుసూదన్ కుటుంబానికి అండగా నిలవడానికి సినీ హీరో మంచు విష్ణు ముందుకొచ్చారు. కావలిలోని మధుసూదన్ నివాసానికి చేరుకున్న విష్ణు, కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు.మధుసూదన్ సతీమణి కామాక్షి, వారి ఇద్దరు పిల్లలను కలిసిన మంచు విష్ణు, దాడి జరిగిన తీరును గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. మధుసూదన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించిన విష్ణు, కుటుంబ సభ్యులకు తన పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంచు విష్ణు మాట్లాడుతూ, ఈ విషాదం తనను ఎంతగానో కలిచివేసిందని, మధుసూదన్ పిల్లల బాధ్యతను తాను స్వీకరిస్తానని ప్రకటించారు. మధుసూదన్ ఇక లేరనే నిజాన్ని ఒప్పుకోవడం కష్టంగా ఉన్నా, వారి పిల్లల భవిష్యత్తు కోసం నేను అండగా ఉంటాను. వారిని దత్తత తీసుకొని, వారి విద్యాభ్యాసం మరియు ఇతర అవసరాల కోసం నేను బాధ్యత వహిస్తానని విష్ణు హామీ ఇచ్చారు. మధుసూదన్ గత 12 సంవత్సరాలుగా బెంగళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నారు. ఆయన తల్లిదండ్రులు తిరుపాలు మరియు పద్మావతి, కావలిలో అరటి పండ్ల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ దాడి సమాచారం వారి వృద్ధ తల్లిదండ్రులకు తెలియజేయడం కూడా కుటుంబ సభ్యులకు పెద్ద సవాలుగా మారింది.

# ఏసిబి కస్టడీకి మాజీ ఈఎన్‌సి హరిరామ్

మొదటి పేజీ తరువాయి

హరి రామ్ ఇంట్లో ఏసీబీ సోదాలు ముగిసిన అనంతరం ఆయనను పోలీసులు జడ్జి ముందు ప్రవేశపెట్టారు. విచారణ జరిపిన న్యాయమూర్తి 14 రోజులు రిమాండ్ విధించారు. దీంతో ఆయనను చంచల్ గూడ జైలుకు తరలించారు. సుమారు రూ. 200 కోట్లకుపైగా అక్రమ ఆస్తులు కలిగి ఉన్నట్లు– ఏసీబీ అధికారులు గుర్తించారు. హరి రామ్ ఇంటితోపాటు– ఏకకాలంలో బంధువుల ఇళ్లల్లోనూ ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏక కాలంలో 14 ప్రదేశాల్లో సోదాలు నిర్వహించారు. గజ్వేల్‌లో భారీగా అక్రమాస్తులను అధికారులు గుర్తించారు. మార్కుర్‌లో 28 ఎకరాల భూమి, కొండాపూర్ షేక్స్‌పేట్, శ్రీనగర్, మాదాపూర్ ప్రాంతాల్లో ఖరీదైన ఫ్లాట్లను ఏసీబీ అధికారులు గుర్తించారు. పటాన్ చెరువులో 20 గుంటల భూమి, ఆరెకరాల మామిడి తోట, ఫామ్ హౌస్‌ను గుర్తించారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఈఎన్‌సీ భూక్యా హరిరామ్ ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో అరెస్టు అయిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్ల మార్పు వ్యవహారంలో భారీ స్థాయిలో అవినీతి



జరిగిందని, ఇందులో హరిరామ్ కీలకపాత్ర షోషించారనే ఆరోపణలు చాలాకాలంగా ఉన్నాయి. మరోపక్క, కాళేశ్వరం ప్రాజెక్టుపై జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ నివేదిక ఇటీవల వెలువడింది. ఈ నేపథ్యంలో హరిరామ్ ఇల్లు, జలసౌధ కార్యాలయం, హరిరామ్ బంధువులు, స్నేహితులకు సంబంధించిన ఇళ్లు సహా 14 ప్రాంతాల్లో ఏసీబీ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. ఈ సోదాల్లో ఏసీబీ అధికారులు కళ్లుచెదిరే ఆస్తులను గుర్తించారు. ఏసీబీ ప్రకటన ప్రకారం.. హరిరామ్‌కు మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ ఉన్న మర్కూక్ మండలంలోనే 28 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. అలాగే, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో వాణిజ్య స్థలం ఉంది. అంతేకాక, హైదరాబాద్‌లోని షేక్‌పేట్, కొండాపూర్‌లో విల్లాలు, మాదాపూర్, శ్రీనగర్‌కాలనీ, నార్సింగ్‌లో ఫ్లాట్లు– ఉన్నాయి. పటాన్‌చెరులో 20 గుంటల భూమి, శ్రీనగర్ కాలనీలో రెండు ఇండిపెండెంట్ ఇళ్లు కూడా ఉన్నాయి.

# అమెరికాకు రూటు మారుతోంది

మొదటి పేజీ తరువాయి

భారతీయ విమానయాన కంపెనీలకు నెలకు రూ.306 కోట్ల అదనపు వ్యయాలు అవ్వొచ్చని అంచనా.

**ఇదే బాటలో విదేశీ సంస్థలూ..**

భారత విమానయాన సంస్థలకు మాత్రమే తమ గగన తలాన్ని మూసివేస్తున్నట్లు పాకిస్థాన్ ప్రకటించింది. అయితే మన దేశానికి సర్వీసులు నిర్వహిస్తున్న పాశ్చాత్య దేశాల విమానయాన సంస్థలు కూడా ఐచ్ఛికంగా పాకిస్థాన్ గగనతలానికి ప్రత్నామ్నాయ మార్గాలను ఎంచుకుంటున్నాయని సమాచారం. పాకిస్థాన్ గగనతలంలో ప్రయాణించినందుకు ఆయా విమానయాన సంస్థలు ప్రతినెలా చెల్లించే మిలియన్ల కొద్దీ డాలర్ల ఆదాయాన్ని ఆ దేశం కోల్పోతోంది. 2019 ఫిబ్రవరిలోనూ భారత్‌తో వివాదం నేపథ్యంలో, గగనతలంపై నిషేధం విధించిన పాకిస్థాన్ అయిదు నెలల్లో 10 కోట్ల డాలర్లు కోల్పోయింది. ఈ సంస్థలన్నీ: గత 2 రోజుల్లో లుఫ్తాన్సా (జర్మనీ), బ్రిటిష్ ఎయిర్‌వేస్, స్విస్, ఎయిర్ ఫ్రాన్స్, ఐటీఏ (ఇటలీ), ఎల్ఓటీ (పోలండ్) వంటి ఐరోపా దేశాల ప్రధాన విమానయాన కంపెనీలు పాకిస్థాన్ గగనతలాన్ని వాడటం మానేశాయి. ఇందువల్ల ఐరోపా, భారత నగరాల మధ్య ప్రయాణ



సమయం గంట పెరిగింది. ఇందుకోసం ఇంధన వ్యయం అధికమైనందున, ఆ భారాన్ని ప్రయాణికులకే సంస్థలు బదలాయిస్తున్నాయి. పాకిస్థాన్ విమానయాన సంస్థలకూ భారం: పాకిస్థాన్ విమానయాన సంస్థలు నిర్వహించే విమానాలకు భారత గగనతలాన్ని నిషేధించారు. ఇందువల్ల పాకిస్థాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్‌కు ఆర్థిక భారం తలెత్తుతోంది. ఇస్లామాబాద్ నుంచి కౌలాలంపూర్‌కు 5.30 గంటల్లో చేరాల్సిన విమానం, చుట్టూతిరిగి వెళ్లేసరికి 8.30 గంటల సమయం పడుతోంది. పాకిస్థాన్ నుంచి బంగ్లాదేశ్, శ్రీలంక వెళ్లాల్సిన విమానాలూ చుట్టూ తిరిగి వెళ్లాల్సిందే.

**హైదరాబాద్ నుంచి ఇబ్బంది లేదు**

మనదేశంలో ఉత్తర ప్రాంతం ముఖ్యంగా దిల్లీ నుంచి విదేశాలకు వెళ్తున్న విమానాలకే పాకిస్థాన్ అడ్డంకి ఎక్కువగా ఉంది. హైదరాబాద్, చెన్నై, బెంగళూరు వంటి దక్షిణ ప్రాంతాలతో పాటు అహ్మదాబాద్, ముంబయి వంటి విమానాశ్రయాల నుంచి బయలుదేరి వెళ్లే విమానాలకు ఇబ్బందులు లేవని నిపుణులు చెబుతున్నారు.

## మొదటి పేజి తరువాయి

### కాంగ్రెస్ రంగు తేలిపోయింది

అన్యాయం చేసిందన్నారు. ప్రాజెక్టులు పూర్తయితే జిల్లా మొత్తం సాగునీటితో సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులు పూర్తి చేయడానికి భారాస పోరాటం చేస్తుంది. తాగు, సాగునీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారాస హయాంలో వచ్చిన నీళ్లు ఇప్పుడు ఎందుకు రావడం లేదు? పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. వాళ్ల మోసం ప్రజలకు తెలిసిపోయింది. మళ్లీ వచ్చేది భారాస ప్రభుత్వమే. తెలంగాణ అభివృద్ధి మాతోనే సాధ్యమవుతుందని హరీశ్ రావు తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్‌కల్ మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. సంగమేశ్వర ప్రాజెక్టు పూర్తయితే జిల్లా మొత్తం సాగు నీటితో సస్యశ్యామలం అవుతుందని చెప్పారు. బసవేశ్వర ప్రాజెక్టు పూర్తి చేయడానికి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని వెల్లడించారు. తాగు, సాగు నీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బీఆర్ఎస్ ఉన్నపుడు వచ్చిన నీళ్ళు ఇప్పుడు ఎందుకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో చేరినవారిలో మాజీ ఎంపీటీ–సీ దేశీటి పటేల్, రవి కుమార్, మాజీ సర్పంచ్ తుకారాం, భాస్కరం, సంగశీటి, సంజీవ్, అమృత్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### నత్తనడకన ఉప్పల్ పై ఓవర్

పైవంతెన కోసం భూమి సేకరణ ప్రక్రియలో జాప్యం అవుతున్న విషయాన్ని కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. ప్రాజెక్టు వేగవంతంగా పూర్తయ్యేలా వెంటనే భూమి సేకరణ పూర్తిచేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుమారు రూ. 400 కోట్ల వ్యయంతో నిర్మితమైన అంబర్‌పేట ÷–లపైఓవర్‌ను మే 5న కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా వంతెన కింద రోడ్డుపై ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు– చేయాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశించారు. కాగా.. మరోవైపు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిలో మొదట ప్రతిబింబించేది హైదరాబాద్ అని.. అభివృద్ధి అంటే కేవలం హై–టె–క్ సిటీ– కాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఓల్డ్ సిటీ–, గౌలిగూడ, అంబర్ పేట్, సనత్ నగర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాలూ కీలకమని తెలిపారు. నిధుల కొరత లేకుండా చూసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ వంటి సమస్యలు బస్తీల్లో రొటీన్ అయ్యాయన్నారు.నగరంలో అవసరమైన ప్రతిచోట స్ట్రీట్ లైట్స్, రీస్టోరేషన్ తక్షణ చర్యలు అవసరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైటెక్ సిటీతో పాటు ఓల్డ్ సిటీ అభివృద్ధిపై సమాన దృష్టితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మెట్రో రైలు ప్రాజెక్టులో అఫ్జల్‌గంజ్ వరకే పరిమితమైన ఫస్ట్ ఫేజ్‌ను విస్తరించాలన్నారు. సెకండ్, థర్డ్, ఫోర్త్ ఫేజ్‌ల కోసం ప్రతిపాదనలు వెంటనే కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం పంపించాలన్నారు.

### కులగణన సర్వేలో రేవంత్ విజయం సాధించారు

కిషన్ రెడ్డి విమర్శలపై స్పందిస్తూ..దీనిపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కులగణనలో రేవంత్ సక్సెస్ అయ్యాడు కాబట్టి డైవర్ట్ చేసి బురద జల్లే ప్రయత్నం చేయకండన్నారు. 100 శాతం సర్వే సక్సెస్ ఫుల్ గా జరిగిందని.. గవర్నర్ కూడా ఆమోదముద్ర వేశారన్నారు. అంటే సర్వే సరిగా జరిగింది అనే కదా..? అని అన్నారు. సర్వే జరిగిన నెల రోజుకు కిషన్ రెడ్డి తెలంగాణలో లేరని అనుకుంటా అన్నారు. అందుకే ఆయనకు కుల గణన మీద పూర్తిస్థాయిలో అవగాహన లేదని జగ్గారెడ్డి అన్నారు. అసెంబ్లీలో మీ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారని.. వాళ్ళు కూడా మద్దతు ఇచ్చినట్లు– తెలిపారు. బీజేపీ ఎమ్మెల్యేల మీద కూడా అనుమానం ఉందా..? అని ప్రశ్నించారు. సర్వేలో పాల్గొనని వాళ్ళ కోసం మళ్ళీ సమయం పొడిగించారు కదా..? అన్నారు. కిషన్ రెడ్డి మాటలు నమ్మకండని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కిషన్ రెడ్డికి సెంట్రల్ పార్టీ మొట్టికాయలు వేసిందని.. అందుకే ఈ మధ్య తరచూ ప్రకటనలు ఇస్తున్నారన్నారు. కేంద్రం నిర్ణయం తీసుకునే సమయంలో ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పారు. రాజకీయ విమర్శలు మానుకోండన్నారు.

### బిసిల గురించి కిషన్ రెడ్డికేం తెలుసు

విజన్ అని చెప్పారు. కేంద్రమంత్రి అయ్యి ఉండి కిషన్‌రెడ్డి ఆలోచించి మాట్లాడాలని అన్నారు. ఏ లెక్కల ప్రకారం తమ కులగణన తప్పని కిషన్ రెడ్డి అంటున్నారని నిలదీశారు. రేపు కేంద్రం కులగణన చేసిన తర్వాత ఆ లెక్కలు చూసి చెప్పాలని సవాల్ విసిరారు. తెలంగాణని కేంద్రం రోల్ మోడల్‌గా తీసుకున్నందుకు రాష్ట్ర బీజేపీ నేతలకి దిమ్మ తిరిగిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి భారత్‌లో హీరోగా నిలబడటం కేంద్ర మంత్రులు జీర్ణించుకోలేక పోతున్నారని బీర్ల ఐలయ్య అన్నారు. కార్మిక దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నిన్న నిజాలు మాట్లాడారని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని గత పదేళ్లలో అభివృద్ధి చేయలేదని అన్న కవిత మాటలను స్వాగతిస్తున్నామని చెప్పారు. ఇప్పుడు కవితకి తలసరి ఆదాయం గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో కొండలు, గుట్టలు, వెంచర్లకు రైతు రైతుబంధు ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కులగణనలో పాల్గొనలేదని.. అప్పుడు కవితకి సామాజిక న్యాయం ఎందుకు గుర్తుకు రాలేదని నిలదీశారు. కేసీఆర్ హయాంలో ఆర్టీసీ కార్మికులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేసినప్పుడు కవిత ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నపుడు కవితకి ఏం గుర్తుకురాదని విమర్శించారు. అధికారం పోయాక సామాజిక న్యాయమని కవిత అంటు–న్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ పేదల నాయకుడని అభివర్ణించారు. ఇచ్చిన హామీలని ఒక్కొక్కటి అమలు చేస్తూ బీఆర్ఎస్ కంటే రేవంత్ ప్రభుత్వంలో మంచి పాలన అందిస్తున్నామని చెప్పారు. వరి ఏస్తే ఉరే అని చెప్పి కేసీఆర్ ఫాంహౌస్‌లో వరి పండిచినప్పుడు కవితకి రైతులు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ సంక్షేమ పథకాలు వచ్చేవని అన్నారు. గత పదేళ్లు ప్రశ్నించని కవిత తన పార్టీలో ప్రాధాన్యత తగ్గగానే ప్రశ్నించటం ప్రారంభించిందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

# రైతులు కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలంటే రైతు ఫార్మర్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి

మిర్యాలగూడ మే 2:- (వార్త మిర్రర్) కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందాలనే రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలను రైతు నేస్తంలో వ్యవసాయ అధికారులు కోరారు. శుక్రవారం కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ చే నిర్వహించబడిన రైతునేస్తం కార్యక్రమంలో ఫార్మర్ రిజిస్ట్రీ, రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలులో భాగంగా కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందదలిచిన ప్రతి రైతు ఆధార్ కార్డు, పట్టా పాస్బుక్, ఆధార్ కార్డుకి అనుసంధానమైన ఫోన్ తెచ్చుకుని వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ఫార్మర్ రిజిస్ట్రీ పూర్తిగా ఉచితంగా చేయబడును. దేశంలో వ్యవసాయభూమి ఉన్న ప్రతి రైతుకు ప్రత్యేక యూనిక్ ఐడి నెంబర్ ఇచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న ప్రతి రైతుకు ఐడి నెంబర్ ఇవ్వడం కోసం కార్యక్రమం చేపడుతుందన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ చేసుకున్న రైతులకు మాత్రమే కేంద్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలు ఉదాహరణకు పీఎం కిసాన్ యోజన (పిఎంకేవై) అందుతుంది లేనిపక్షంలో అది నిలిపివేత జరుగుతుందన్నారు. కార్యక్రమాన్ని వ్యవసాయ భూమి ఉన్న ప్రతి రైతు సద్వినియోగం చేసుకొని సంబంధించిన వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకుని కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని వ్యవసాయ పథకాలకు అర్హులుగా ఉంటారు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇట్టి కార్యక్రమానికి రైతు వేదిక మిర్యాలగూడ నుండి దృశ్యమాధ్యమంలో మిర్యాలగూడ వ్యవసాయ సహాయ సంచాలకులు మిర్యాలగూడ ఇంచార్జ్ ధీరావత్ సైదానాయక్, డివిజన్ స్థాయి మండల వ్యవసాయ



అధికారులు శివరాం, రుసేంద్రమని, సరిత, కిషోర్ నాయక్ వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు

# చౌటుప్పల్ నారాయణపూర్ మండలాలకు కృష్ణా జలాలు

## శివన్నగూడెం రిజర్వాయర్ నుండి 2 మండలాలకు కృష్ణ నీటిని తీసుకొచ్చే విధంగా ప్రణాళికలు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : డిండి ఎత్తిపోతల పథకంలో భాగంగా మునుగోడు నియోజకవర్గం లోని లక్ష్మాపురం శివన్న గూడెం రిజర్వాయర్లకు కొనసాగింపుగా నారాయణపూర్, చౌటుప్పల్ మండలాలకు నీరందించడానికి కావలసిన ప్రణాళికలు సాధ్యసాధ్యాల పై రిటైర్డ్ ఇంజనీర్స్ ఫోరం సభ్యులు, ఇరిగేషన్ అధికారులతో మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చౌటుప్పల్ పట్టణం వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న సందర్భంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని జనాభాకు సరిపడా తాగునీరు అందించడంతోపాటు, నారాయణపూర్ చౌటుప్పల్ మండలాల్లోని చెరువులు కుంటలను నింపి భూగర్భ జలాలను రీఛార్జి చేసే విధంగా శివన్న గూడెం రిజర్వాయర్ నుండి నీటిని తీసుకొచ్చేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఈ రెండు మండలాలకు నీటిని తీసుకొచ్చే విషయంలో తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్స్ ఫోరం సభ్యుల సలహాలు సూచనలు



# దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

## ::: కాటేపల్లి నవీన్ ఏ ఎమ్ సి డైరెక్టర్ చౌటుప్పల్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : త్వరలో చేపట్టబోయే జనాభా లెక్కల్లో కులగణన కూడా చేపట్టాలని ఢిల్లీలో జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకున్నందుకు స్వాగతిస్తున్నామని, ఆలస్యంగా నైనా చారిత్రాత్మక నిర్ణయం ప్రకటించి నందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీ గారికి ధన్యవాదాలు తెలిపారు. ఇదే కాకుండా దేశవ్యాప్తంగా బీహార్, తెలంగాణ రాష్ట్రాలు ఇప్పటికే కూలగణన చేపట్టాయని దీంతో కేంద్ర ప్రభుత్వం కూడా అనివార్యంగా కులగణన చేపట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కులగణను రాజకీయంగా వాడుకోకుండా సమగ్ర కులగణన చేపట్టి బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక రిజర్వేషన్లకు 50% పరిమితి విధించారని, ఈ కులగణన ద్వారా 50% పరిమితి ఎత్తివేసి, ఎవరి జనాభా దామాషా ప్రకారం వారికి రిజర్వేషన్లు కల్పించాలని బలరామ్ కోరారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కూడా దేశవ్యాప్తంగా కులగణన డిమాండ్ ను జాతీయ స్థాయిలో ఒక ఎజెండా అంశం గా తీసుకొచ్చారని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ గారికి కూడా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు. ఇప్పటికైన సామజిక రిజర్వేషన్ల పై విధించిన 50% పరిమితిని ఎత్తివేసి, తెలంగాణలో 42%, బీహార్ లో 65% రిజర్వేషనలకు కేంద్రం ఆమోదించాలన్నారు.



# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 2 : జన గణన తో పాటు బీసీ ల కుల గణన ఆర్డినెన్సును కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ ఆమోదించిన సందర్భంగా మన ప్రియతమ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రాయికల్ మండల మరియు పట్టణ శాఖ నాయకులు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా అధ్యక్షులు తోపారపు ఆశన్న మాట్లాడుతూ భారత దేశంలో జన గణనతో పాటు కుల గణన కూడా చేపట్టడం ప్రజానీకానికి ఎంతో హర్షనీయమైనదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఓబీసీలకు ఉన్నత అవకాశాలు అందుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాయికల్ మండల మాజీ ఎంపీటీసీ ఆకుల మహేష్, మాజీ సింగిల్ విండో చైర్మన్ ముత్యం రెడ్డి, అన్నవేణి వేణు, రాయికల్ పట్టణ ప్రధాన కార్యదర్శి బోడుగం శ్రీకాంత్ రెడ్డి, కుంబోజి రవి, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు సూరతాని భాగ్యలక్ష్మీ, కిషన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కురుమ మల్లారెడ్డి, కురుమ నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు మచ్చ నారాయణ, గాజెంగి అశోక్ జి, మాజీ అధ్యక్షులు ఆసరి మల్లేష్, ఉపాధ్యక్షులు కునరపు భూమేష్, కదర్ల శ్రీనివాస్, శ్రీకాంత్ గౌడ్, కార్యదర్శి సామల సతీష్, చంద రమేష్, బీజేవైఎం నాయకులు సాయి రాజ్ గౌడ్, రవి కిరణ్, కొక్కు రాజు, దళిత మోర్చా అధ్యక్షులు బన్న సంజీవ్, కార్యదర్శి రాజేష్, అందె శంకర్,



భూత్ అధ్యక్షులు అందే శంకర్, దాసరి సంతోష్, కురుమ ప్రేమ్ రెడ్డి, సంజీవ్, అల్లె నర్సయ్య, కైరాం సుదర్శన్, కొత్తపెల్లి అరవింద్, డిష్ రెడ్డి, సురేందర్, అజయ్ చింతల, పాలెపు చందు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# కమలాపూర్ లో ఈనెల 4వ తేదీన ఈదమ్మ తల్లి ఆలయ నిర్మాణ భూమి పూజ

దేవరకొండ మే 02 వార్త మిర్రర్ : దేవరకొండ మండలం కమలాపూర్ గ్రామంలో ఈనెల 4 తేదీ ఆదివారం నాడు గ్రామంలో ఈదమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణం భూమి పూజ కోసం దేవరకొండ మాజీ శాసనసభ్యులు రవీంద్ర కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా ఆహ్వానించిన కమిటీ సభ్యులు. అనంతరం భూమి పూజ కరపత్రాలను దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు నర్రబాలు కార్యదర్శి, కమలాపూర్ మాజీ సర్పంచ్ రేపాని ఇద్దయ్య ప్రధాన కార్యదర్శి రేపాని యాదయ్య ఉపాధ్యక్షులు పల్లపు వెంకన్న కోశాధికారి బోదాసు యాదయ్య కమిటీ కార్యవర్గ సభ్యులు నర్ర కిషోర్ రేపాని అనిల్ బోదాసు రాములు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా గౌర బీరప్ప

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిది మే 02 : రాష్ట్రీయ లోక్ దళ్ (ఆర్ ఎల్ డి) పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి గా, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన గౌర బీరప్ప నియమితులయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా నాపై నమ్మకంతో నన్ను నియమించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ కి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో స్కాలర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా విశ్వవిద్యాలయాల సమస్యల పైన అనేక రకాల పోరాటాలు చేశానని తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పని చేశానని అన్నారు. చాలా సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ విధేయుడిగా ఉన్నానని, కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఆహ్వానం మేరకు గత గ్రాడ్యుయేట్ ఎన్నికలలో కోఆర్డినేటర్ గా ఉండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేశానని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోని పెద్దలు పట్టించుకోకపోవడం, ప్రాధాన్యతను ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ పార్టీని విడాల్సి వచ్చిందని అన్నారు. రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కపిలవాయి దిలీప్ కుమార్ ఆహ్వానం మేరకు ఆర్ ఎల్ డి పార్టీలో చేరానని తెలిపారు. నన్ను గుర్తించి నాకు రాష్ట్ర అధికార ప్రతినిధి గా, జిల్లా అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన తెలంగాణ రాష్ట్ర పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ.. జిల్లాలోని అన్ని మండలాలలో, గ్రామాలలో కమిటీలను ఏర్పాటుచేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.





# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహసీల్దార్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 2 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కిష్టంపేట లో రైతు ఉత్పత్తి దారుల కంపెనీ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నడుస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం రాయికల్ తహసీల్దార్ ఖయ్యుమ్ సందర్శించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రైతులతో మాట్లాడుతూ వరి ధాన్యం కొనుగోలులో ఎదురవుతున్నా ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. మ్యాచర్ వచ్చిన ధాన్యం తూకం వేసి లారీలు మిల్లులకు త్వరగా పంపించాలని నిర్వాహకులను ఆదేశించారు. లారీల కొరత ఉంటె తమ దృష్టికి తేవాలని, లారీల కొరత లేకుండా చర్యలు తీసుకుంటానని తహసీల్దార్ ఖయ్యుమ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఎఫ్ పి ఓ చైర్మన్ అత్తినేని శంకర్, మాజీ సర్పంచ్ స్వరూప గోపి, డైరెక్టర్ లు కొండపలుకుల రత్నాకర్ రావు, తిరుమల శంకర్, ఎంబారి వెంకట్ రెడ్డి, సి ఈ ఓ రాకేష్, రాజేష్, నాయకులు ఆకుల అంజయ్య, ఆవుల మల్లయ్య, కచ్చకాయల సురేష్, ఆకుల జలపతి, రాజారెడ్డి, మిరుపిత్తుల మల్లయ్య మరియు రైతులు పాల్గొన్నారు.



# సగర భగీరథ మహర్షి రాష్ట్రస్థాయి జయంతి ఉత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఈనెల 4వ తేదీ ఆదివారం నిర్వహించనున్న శ్రీశ్రీశ్రీ సగర భగీరథ జయంతి వేడుకలకు సంబంధించిన "వాల్ పోస్టర్" ను తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, సగర సంఘం రాష్ట్ర నాయకులు, తదితరులు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ నగర భగీరథ మహర్షి జయంతి 04/05/2025 ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర సగర సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు కావున ప్రతి జిల్లా, గ్రామాల నుంచి సగరులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

# ఎర్లీ బర్డ్ స్కీం ను ఈ నెల 7 వరకు పొడగింపు

మిర్యాలగూడ మే 2:- (వార్త మిర్రర్) : రాష్ట్ర మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆదేశాల మేరకు ఎర్లీ బర్డ్ స్కీం ను ఈ నెల 7వరకు పొడిగించారని మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ విలేఖరులకు శుక్రవారం తెలిపారు. ఎర్లీ బర్డ్ స్కీంలో భాగంగా ఆస్తిపన్ను ముందస్తుగా చెల్లిస్తే 5 శాతం రాయితీ పొందే అవకాశాన్ని ఈ నెల 7వరకు పొడిగిస్తూ ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. మిర్యాలగూడ ప్రజలు తమ ఆస్తి పన్ను ముందుగా చెల్లించి రాయితీనీ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



# డిగ్రీ విద్యార్థులతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

## ::: ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 1 : డిగ్రీ విద్యార్థులకు పరీక్షలు నిర్వహించకుండా వారి జీవితాలతో చెలగాట మాడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి తీగుళ్ళ శ్రీనివాస్ విమర్శించారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాకపోవడంతో ఫీజులు చెల్లించలేనిదే పరీక్షలు నిర్వహించమని ప్రైవేటు కాలేజీల యజమాన్యం చెప్పడంతో యూనివర్సిటీ పరిధిలో ఇప్పటికీ రెండు మూడు సార్లు పరీక్షలు వాయిదా పడ్డాయని, ప్రైవేటు కాలేజీల యజమాన్యంతో యూనివర్సిటీ అధికారులు చర్చలు జరిపి డిగ్రీ పరీక్షలు వెంటనే నిర్వహించాలని, ఇప్పటికే విద్యా సంవత్సరం ముగిసిందని పరీక్షలు పూర్తి కాకపోవడంతో విద్యార్థులు ఎలా ఉన్నత చదువులకు వెళ్లడం పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావడం అవుతుందని ప్రశ్నించారు. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడాలని, వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు కాలేజీల యజమాన్యం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పట్టింపులకు పోకుండా పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. డిగ్రీ పరీక్షలు ఆలస్యం చేయకుండా వెంటనే నిర్వహించాలని లేకుంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపడతామని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.



# విధులకు గైరాజరైన 8 మంది వైద్యాధికారులపై చర్యకు కలెక్టర్కు సిపారస్ చేసిన సబ్ కలెక్టర్

మిర్యాలగూడ, మే 2:-(వార్తమిర్రర్) : మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో విధుల్లో నిర్లక్ష్య, ముందస్తు అనుమతి లేకుండా విధులకు డుమ్మా కొట్టిన 8 మంది డాక్టర్లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం పంపిన లేఖలో జిల్లా కలెక్టర్ కు మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ నివేదించారు. తనకు ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది లేరని రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని గురువారం ఒకరి నుండి ఫోన్ రాగా వెంటనే ఆసుపత్రికి చేరుకుని హాజరు రిజిస్టర్ పరిశీలించగా 43 డాక్టర్లలో 8 మంది సూపరింటెండెంట్ నుండి ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా విధులకు హాజరు కాలేదని లేఖలో పేర్కొన్నారు. 8 మంది వైద్యుల్లో జనరల్ ఫిజిషియన్లు భానుప్రసాద్, ప్రసూన, పల్మోనాలజిస్ట్ రోహిత్, అనస్థీషియా సంతోష్ కుమార్, గైనకాలజిస్ట్ స్పందన, సైకియాట్రిస్టులు విజయ్ కుమార్, విరజ, ఆప్థామలజిస్ట్ ప్రజ్ఞారెడ్డిలున్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో పర్యవేక్షణ లోపం వల్ల వైద్యులు, సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించడం లేదన్నారు. దీంతో అనారోగ్యంతో బాధపడుతున్న ప్రజలు డాక్టర్ల గంటల తరబడి వేచి చూడాల్సి వస్తున్నదని ఆయన లేఖలో తెలిపారు. మిర్యాలగూడ డివిజన్ లో వందలాది మంది రెఫరల్ ఆసుపత్రి అని రోగులు వచ్చి ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.



# జన ఔషధక్ కేంద్రాల ద్వారా సామాన్య ప్రజలకు ఉపయోగం: ఈటల

### గోపు ఆధ్వర్యంలో చేసిన జన ఔషధక్ కేంద్రాన్ని ప్రారంభించిన ఈటల



వార్త మిర్రర్, మల్కాజిగిరి: ప్రధానమంత్రి భారతీయ జన్ ఔషధీ కేంద్రాన్ని మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటే ల రాజేందర్, మాజీ డిజిపి డాక్టర్ సిఎన్ గోపినాథ్ రెడ్డి, బిజెపి డిస్టిక్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ గోపు రమణారెడ్డి ఏర్పాటుచేసిన జన్ ఔషధీ కేంద్రం ఏర్పాటు చేయటం వల్ల బీద,బడుగు, బలహీన వర్గాల వారికి ఎంతో ఉపయోగమని మార్కెట్ ధరల కన్నా 50 నుండి 90% తక్కువ ధరలకే నాణ్యత కలిగిన మందులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ కేంద్రంలో దాదాపు 2500 పైగా అనేక రకమైన జబ్బులకు వివిధ రకములైన మందులు అందుబాటులో ఉన్నాయని మహిళలు వాడుకునే సానిటరీ ఫ్యాట్స్ కూడా రూపాయి కు ఒక ప్యాడ్ అందుబాటులోకి వచ్చినాయి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 45 కోట్ల సానిటరీ ఫ్యాట్స్ వివిధ రకాల జన ఔషధీ కేంద్రాల ద్వారా సరఫరా చేస్తుందని అన్నారు. ఈ కేంద్రాలలో అనేక రకమైన పౌడర్స్, ఆయింట్మెంట్స్ ఇంజక్షన్స్ సర్జికల్ డిస్పోజబుల్ అందుబాటులో ఉన్నాయని అన్నారు. మాజీ డిజిపి గోపినాథ్ రెడ్డి మాట్లాడుతూ గోపు రమణారెడ్డిని, గోపు లక్ష్మీ ని అభినందించారు. వీరు ఇప్పటికి అనేక జన్ ఔషధీ కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నారని గోపు లక్ష్మి, గోపురమన రెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి పార్టీ భారతీయ జనతా పార్టీ నాయకులు పీఎం జన్ ఔషధీ సమస్త సభ్యులు ఇతర అనేకమంది అభిమానులు పాల్గొని ఈటల రాజేందర్ని కలిసి ఈ కార్యక్రమానికి వచ్చినందుకు అభినందనలు తెలిపారు.

# ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ (AIOBCSA) తరఫున కేంద్రమంత్రివర్గానికి కుల గణాంకాల పరిశీలనకు ఆమోదాన్ని స్వాగతీస్తున్నామన్నాము




సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 2 ..ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ (AIOBCSA) తరపున, కుల గణాంకాలను చేపట్టేందుకు కేంద్రమంత్రివర్గం తీసుకున్న చారిత్రక నిర్ణయానికి గుండెతట్టు ధన్యవాదాలు తెలుపుతున్నాము. దేశంలోని సామాజిక న్యాయం, సమానత్వానికి ఇది ఒక కీలక మెట్టు.కుల గణాంకాల ద్వారా దేశంలోని వాస్తవిక సామాజిక వర్గాల పరిస్థితిని సమగ్రంగా అర్థం చేసుకునే అవకాశం లభిస్తుంది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన ప్రజల జనాభా, జీవన స్థితిగతులు, విద్యా, ఉద్యోగ అవకాశాలలో వారి స్థితి తదితర అంశాలపై స్పష్టత కలుగుతుంది. ఇది ప్రజాస్వామ్యంలో సమానవకాశాల కోసం ఒక బలమైన సాధనంగా మారుతుంది. ఓబీసీ వర్గానికి ఇది ఎంతో అవసరమైన విజయం. గత ఎన్నో దశాబ్దాలుగా ఓబీసీ వర్గాలు తమ జనాభా మేరకు హక్కులు పొందాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రిజర్వేషన్లు, విద్యా, ఉద్యోగాల్లో సమానవకాశాలు లభించాలని డిమాండ్ చేస్తూ వచ్చాయి. కానీ స్పష్టమైన గణాంకాల లేకపోవడం వల్ల ఆ డిమాండ్లకు పునాది లేకుండా పోయింది. ఈ నేపథ్యంలో కుల గణాంకాలను ఆమోదించడం ఓబీసీల న్యాయమైన పోరాటానికి అండగా నిలుస్తుంది.ఈ నిర్ణయం తీసుకోవడానికి ప్రాధాన్యతనిచ్చిన ప్రధాన మంత్రి గారు, కేంద్రమంత్రివర్గ సభ్యులకు మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. అలాగే గతంలో నుంచీ కుల గణాంకాల కోసం పోరాడుతున్న సామాజిక న్యాయ నేతలు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలు మరియు ప్రజాసంఘాలను కూడా మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాము. AIOBCSA తరపున, కుల గణాంకాలను పూర్తి పారదర్శకతతో, సాంకేతిక పరంగా ఖచ్చితంగా నిర్వహించాలన్న డిమాండ్ చేస్తూ, దీనిని విజయవంతంగా పూర్తిచేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిపూర్ణ సహకారం అందించాల్సిన అవసరం ఉంది. కుల గణాంకాల ఫలితాలను ప్రజలతో పంచుకుంటూ, వాటి ఆధారంగా సంక్షేమ పాలనకు దారితీయాలని ఆశిస్తున్నాము.ఈ చారిత్రక నిర్ణయంతో, దేశంలో సమానత్వ సాధనకు బలమైన అడుగు పడిందని విశ్వసిస్తున్నాము. ఇది భవిష్యత్తు తరాలకి న్యాయంగా, సమగ్రంగా అభివృద్ధి చెందే మార్గాన్ని చూపిస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నది %ూ×ాదీజూా% జాతీయ అధ్యక్షుడు కిరణ్ కుమార్ మరియు ఆల రామకృష్ణ గారు, మరియు బిసి ఆజాద్ ఫౌండేషన్ చైర్మన్ సిద్దేశ్వర పటేల్, AIOBCSA ఓయూ బృందం పాల్గొన్నారు.

# పదవ తరగతిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులను సత్కరించిన ఎమ్మెల్యే బాలునాయక్





దేవరకొండ మే 02 వార్త మిర్రర్ : దేవరకొండ పట్టణ కేంద్రంలోని బచ్ పన్ & ఆక్స్ఫర్డ్ గ్రామర్ హై స్కూల్ విద్యార్థులు బుధవారం వెలువడిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మానం కార్యక్రమంలో పాల్గొని, ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సన్మానం చేసి, మెమెంటో అందజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో సమూలమైన మార్పు రావాలంటే ప్రతి వారికీ నాణ్యమైన విద్యను అందించాలన్న లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ముఖ్యంగా రెసిడెన్షియల్ పాఠశాలలు, ప్రైవేటు సంస్థలు మెరుగైన ఫలితాలు సాధించడం పట్ల సిబ్బందిని, అధ్యాపకులను, విద్యార్థులను ఎమ్మెల్యే గారు మనస్ఫూర్తిగా అభినందించారు.ప్రైవేటు & ప్రభుత్వ పాఠశాలలు మెరుగైన ఫలితాలు సాధించడం ప్రజా ప్రభుత్వం పనితీరుకు గీటురాయి అని అన్నారు.దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, PACs చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య,యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, సీనియర్ నాయకులు పాప నాయక్, సురేందర్ రెడ్డి,పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

### పలువురు జిల్లా అధికారులకు సమ్మె నోటీసులు అందజేత





నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి : మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై మే 20న 10 కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా పంచాయతీ కార్యాలయ పరిపాలన అధికారికి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సూపరింటెంట్ కు సమ్మె నోటీస్ లు అందజేశారు. కార్మిక వర్గ హక్కులపై బిజెపి ప్రభుత్వం చేస్తున్న దాడికి వ్యతిరేకంగా మే 20న 10 కేంద్ర కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఫెడరేషన్లు దేశవ్యాప్తంగా చేస్తున్న సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చి కార్మిక హక్కులను కాలరాస్తుందని విమర్శించారు.77 ఏండ్ల స్వతంత్ర భారతంలో కార్మికుల రెక్కల కష్టంతో నిర్మించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు దారా దత్తం చేస్తుందని ఆయన అన్నారు.ఈ ప్రైవేటీకరణతో సామాజిక న్యాయం దెబ్బతింటుందని రిజర్వేషన్లు రద్దు అవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికే ధరలు అవకాశాన్ని అంటుతుంటే మళ్లీ పెట్రోల్ గ్యాస్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. 11ఏళ్ల బిజెపి పాలనలో దేశం అన్ని రంగాల్లో అధోగతి పాలైందని అన్ని తరగతుల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజల మధ్యన కుల మతాల పేరుతో విభజన సృష్టించి రాజకీయం పబ్బం గడుపుతుందని అన్నారు.మోడీ విధానాలపై కార్మిక వర్గం ప్రతిఘటనే మే 20న జరిగే దేశవ్యాప్త సమ్మె అని అన్నారు.145 కోట్ల ప్రజల ప్రయోజనాల కోసం జరిగే ఈ దేశభక్తియుత సమ్మెలోకార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, ఇరిగి ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 4న జరిగే సాంస్కృతిక కార్యక్రమాల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్





మిర్యాలగూడ, మే 2:-(వార్తమిర్రర్) : ఈ నెల 4న బిఎల్ఆర్ బ్రదర్స్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ స్టేడియంలో సౌత్ ఇండియన్ సింగర్ మంగ్లీ ఆధ్వర్యంలో సౌండ్స్ ఆఫ్ మంగ్లీ లైవ్ ఇన్ కాన్సెప్ట్ సాంస్కృతి కార్యక్రమం మ్యూజికల్ నైట్ ద్వారా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లే ప్రోగ్రాం నిర్వహించనున్నారు. కార్యక్రమానికి కావాల్సిన స్టేజి ఏర్పాట్లను దగ్గరుండి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ శుక్రవారం పర్యవేక్షించారు. కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, మాజీ కౌన్సిలర్లు దేశిడి శేఖర్ రెడ్డి, వార్డ్ ఇన్చార్జులు గోదాల జానకిరామ్రెడ్డి ,మేకల శ్రీనివాస్, గొట్టిముక్కల లక్ష్మణ్ పట్టణ ఉపాధ్యక్షుడు సికిందర్ భాష , టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్ ఉన్నారు. కార్యక్రమానికి మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు.



# పదవి విరమణ పొందిన ఆర్మీ జవాన్‌కు ఘన స్వాగతం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 2 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతి పూర్ గ్రామానికి చెందిన నూకల మల్లయ్య భారతీయ ఆర్మీలో 17 సంవత్సరాలు విధులు నిర్వహించి దేశ రక్షణలో తన వంతు భాగస్వామ్యమై తన స్వగ్రామం భూపతి పూర్ కు రాగ ఆయన మిత్రులు మల్లయ్య కు ఘన స్వాగతం పలికారు. పుష్ప గుచ్చాన్ని అందజేసి పూల మాలతో సత్కరించి ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మిత్రులు గ్రామస్తులు మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, ఉపసర్పంచ్ అన్నవేని వేణు, ఎంపీటీసీ మహేశ్వరరావు, తుమ్మనపల్లి విజయ్, దేవేందర్ రెడ్డి, జిత్తు, కామని లక్ష్మణ్, ఏనుగు రాజారెడ్డి, రాంప్రసాద్, బొడ్డుపెల్లి విజయ్, మోతే అంజయ్య, బొల్లె తేజ, గ్రామ పెద్దలు, యువత, మహిళలు ఘన స్వాగతం పలికారు.

# ఓపెన్ యూనివర్సిటీలో గిరిజన మహిళ ప్రొఫెసర్ ను లైంగికంగా వేధిస్తున్న నాగరాజుపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ::: తెలంగాణ గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షులు శరత్ నాయక్




సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 2 డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ లో ప్రొఫెసర్ గా పని చేస్తున్న గిరిజన మహిళా ప్రొఫెసర్ పై లైంగికంగా వేధిస్తున్న కాంట్రాక్టు ప్రొఫెసర్ నాగరాజు పై వెంటనే చర్యలు తీసుకోవాలనీ తెలంగాణ గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శరత్ నాయక్ డిమాండ్ చేశారు. ఇప్పటికే యూనివర్సిటీ విసీ గారికి మహిళా ప్రొఫెసర్ ఫిర్యాదు చేసిన నాగరాజు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, నాగరాజును పూర్తిస్థాయిలో విధుల నుంచి తొలగించేంతవరకు గిరిజన సంఘాలు ఆందోళన చేస్తామని లేని పక్షంలో యూనివర్సిటీని కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు.



# బీసీ కులగణన చేస్తున్నందుకు కృతజ్ఞతలు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : దేశవాప్తంగా బీసీ కులగణన చేస్తున్నందుకు కేంద్రప్రభుత్వానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం సభ్యులు ధన్యవాదాలు తెలిపారు మియాపూర్ ప్రశాంత్ నగర్ లో సమావేశామైన సంఘం సభ్యులు భేరి రాంచందర్ యాదవ్, రమేష్ యాదవ్, నర్సింగ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# వైదేహి డాల్ఫిన్ హై స్కూల్ ఉత్తమ ఫలితాలు..





సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 2: తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఎస్ఎస్సి ఫలితాల్లో శాంతినగర్ లోని వైదేహి డాల్ఫిన్ హై స్కూల్ ఉత్తమ ఫలితాలను సాధించింది. ఎండి అరహనుల 533, టి అక్షిత 529, ఎం షణ్ముఖ ప్రియా 522, అలీషా తపస్సు 509 రేష్మ బేగం 505 మార్కులు సాధించి స్కూల్ టాపర్లుగా నిలిచారు. ఈ ఏడాది టెన్త్ లో ఉత్తమ ఫలితాలు 93'/,సాధించడంపై పాఠశాల యజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను స్కూలు యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.



# మంత్రులను మర్యాదపూర్వకంగా కలిసిన యలమంచి ఉదయ్ కిరణ్ టీం



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : మియాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యలమంచి ఉదయ్ కిరణ్ మరియు టీమ్ సభ్యులు , తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని మరియు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ లను మినిస్టర్ క్వార్టర్స్ లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అభివృద్ధి భవిష్యత్తుపై సాధారణంగా చర్చ జరిగింది. పార్టీ పటిష్టత, ప్రజల శ్రేయస్సు కోసం అవిశ్రాంతంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లో కి తీసుకుని వెళ్ళాలని యలమంచి టీం సభ్యుల కు మంత్రులు సూచించారు. తెలంగాణ మెరుగైన భవిష్యత్తు దిశగా మా ప్రయాణంలో మంత్రి వర్యుల విలువైన సమయం మా కొరకు కేటాయించి మార్గదర్శనం చేస్తూ, మమ్మల్ని ప్రోత్సహిస్తున్న మంత్రులకు ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ టీం సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# కేసిఆర్ కళాభారతిలో కేసిఆర్ పేరు తొలగించడంపై భగ్గుమన్న బిఆర్ఎస్ శ్రేణులు

### ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు







మిర్యాలగూడ మే 2:-(వార్తమిర్రర్) : కెసిఆర్ కళాభారతి పేరులో కెసిఆర్ పేరును తొలగించడం పట్ల భగ్గుమన్న బిఆర్ఎస్ శ్రేణులు. మిర్యాలగూడ నియోజకవర్గ కేంద్రం టౌన్ నడిబొడ్డున రూ.10 కోట్లతో బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్ కళాభారతి ని నిర్మించారనీ కేసిఆర్ కళాభారతిని మిర్యాలగూడ నియోజకవర్గ కవులు, కళాకారులు, రచయితలు, సాంస్కృతిక ప్రియూలకు అంకితం చేస్తూ.. వారి కార్యక్రమాలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సెంట్రల్ ఏసి తో నిర్మించి ఇచ్చామని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు అన్నారు. కెసిఆర్ కళాభారతి పేరులో కేసీఆర్ పేరును స్థానిక పాలకుల సూచనతో మున్సిపల్ అధికారులు, సిబ్బంది తొలగించడంతో బిఆర్ఎస్ శ్రేణులు మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో భగ్గుమన్నారు. అదే కెసిఆర్ కళాభారతి ముందు బైఠాయించి భారీ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ 2006లో శంకుస్థాపన చేసిన కేసీఆర్ కళాభారతిని బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చే వరకు కనీసం 30 శాతం పనులు చేపట్టకుండా నిర్మించి అరకొర పనులు కూడా శిధిలావస్థకు వస్తే నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన నాటి నుంచి దీనిపై ధృష్టి పెట్టి పలుమార్లు కెసిఆర్ ని, అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ని కలిసి ఈ ప్రాంత కళాకారుల పరిస్థితిని వివరించి పూర్తిగా నిర్మాణం చేపట్టి 2023 అక్టోబర్ 2న అప్పటి మంత్రి కేటీఆర్, అప్పటి జిల్లా మంత్రి జగదీష్ రెడ్డిచే ప్రారంబించారు. ప్రభుత్వం మారిన అనంతరం ప్రస్తుత పాలకులు చేయవలసిన అభివృద్ధి పనులపై ధృష్టి పెట్టకుండా కూల్చుడు, పేర్లు మార్పుపై ఆలోచిస్తున్నారన్నారు. నేను పదేళ్ళు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఏనాడైన ఎటువంటి చర్యలకు పాల్పడలేదని, ప్రజలకు ఏం కావాలో అది చేసే వారే నాయకులు తప్ప ఇబ్బంది పెట్టె వారు కాదని తెలుసుకోవాలని సూచించారు. దాదాపు 973 కోట్ల రూపాయలు నా హయాంలో మంజూరు చేసి టెండర్లు పిలిచి ఉన్నవి, వాటిని పూర్తి చేస్తే చాలని, ఇంకా మిర్యాలగూడకు ఏం వద్దని హితవు పలికారు. వాటిని సంపూర్ణంగా వాడుకోకుండా అన్నీ నిధులు రద్దు చేసుకుంటూ పోతే పక్క నియోజకవర్గం వారు తీసుకెళ్తుంటే చూస్తూ ఉండడం తప్ప వీళ్ళు ఏమి చేయలేక పోతున్నారని ప్రస్తుత పాలకులను ఉద్దేశించి చెప్పారు. ఆనాడు కెసిఆర్ యాదాద్రి థర్మల్ ప్లాంటు లో 573 మందికి ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారని, అదే కాకుండా ఒక వెయ్యి మందికి అవుట్ సోర్సింగ్ రూపంలోనో ,మరేతర మార్గం ద్వారా ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారని, కానీ పాలకులు హడావుడిగా 116 మందికి ఉద్యోగాలు ఇప్పించి మిగతా వారిని వదిలేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక అంశాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం, సబ్ కలెక్టర్ కార్యాలయం, డిఎస్పీ కార్యాలయాలలో వినతిపత్రాలు సమర్పించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, మరలా యధావిధిగా పేరు పెట్టాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి,యడవెల్లి శ్రీనివాసరెడ్డి, ఎండి. మోహ్సిన్ అలీ, డి.చిట్టిబాబు నాయక్, బైరం సంపత్, డి.బాలాజీనాయక్, పాలుట్ల బాబయ్య, మట్టపల్లి సైదయ్య యాదవ్,ఎండి.మాక్ధూమ్ పాషా, అంగోతు హాతీరాం నాయక్, ఎండి.ఇలియాస్ ఖాన్, చిర్ర మల్లయ్య యాదవ్, రాములు గౌడ్, మహిళా నాయకులు కుర్ర చైతన్య, పెండ్యాల పద్మ, షెహనాజ్ బేగం, కొదటి రమా, ధనమ్మ, ఉమా,ఎండి. షోయబ్, ఒగ్గు జానయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైస్‌మిల్లుల్లో ఆకస్మిక తనిఖీ: ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి మే 2 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండలంలో సద్గురు రాఘవేంద్ర పారా బాయిల్డ్ ఇండస్ట్రీస్ రైస్ మిల్లును ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి రైతుల యొక్క సమస్యలను రైస్ మిల్లులోకి వెళ్లి వారిని అడిగి తెలుసుకున్నాడు. అనంతరం రైతులు పండించిన పంటను మిల్లర్ల దగ్గరకు అమ్ముకోవడానికి ధాన్యాన్ని తీసుకొస్తే మిల్లర్ల యజమాన్యం తరుగు పేరుతో రైతులను నట్టేట ముంచుతూ వారి కష్టార్జితం దోచుకుంటున్నారు. ఇదేంటి నీ ప్రశ్నించిన రైతులను మీకు ఇష్టం వచ్చిన దగ్గర అమ్ముకోండి అని రైతులను బెదిరింపులకు గురి చేస్తున్నారు. జీడిపల్లి గ్రామంలో సదరు రైతుకు చెందిన వరి ధాన్యాన్ని ముందే ఒక క్వింటాలుకు మూడు కిలోలు తరుగు తీస్తూ మిల్లర్ల వద్దకు వరి ధాన్యాన్ని తీసుకొస్తున్నారు. తాలు పేరుతో రైస్ మిల్లర్లు రైతుల నడ్డి విరుస్తూ సుమారుగా 8 కేజీల నుంచి 10 కేజీల వరకు ఒక క్వింటాలు పై రైస్ మిల్ యాజమాన్యులు కోతలు విధిస్తున్నారు. మిల్లర్లు 10 కేజీలు అదనంగా కోతలు విధించడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు. జీడిపల్లి గ్రామానికి చెందిన రైతు కోట్ల రాములు 181వరి ధాన్యం బ్యాగులను తూకం చేసి మిల్లర్ల వద్దకు తీసుకురాగా రైస్ మిల్ యాజమాన్యం 181 వరి ధాన్యం బ్యాగులకు గాను 170 బ్యాగులకు మాత్రమే రైతుకు డబ్బులు పడతాయని తెలియజేశారు. పది బ్యాగుల ధాన్యం కట్ చేయడం జరిగింది.దీంతో తను రక్తం చిందించి పండించిన పంటను రైస్ మిల్లు యాజమాన్యం దోచుకోవడంతో సదరు రైతు తీవ్ర ఆవేదనకు గురవుతూ కన్నీరుగా మున్నేరుగా విలపిస్తున్నారు.రైతుల ఆవేదనతో వారి సమస్యలను తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అదనపు కలెక్టర్ కి ఫోన్ ద్వారా సమాచారం అడిగి తెలుసుకోవడం జరిగింది.కల్వకుర్తికి ఒకే రైస్ మిల్లుకు వడ్లు కొనుగోలు చేయడం ఎందుకు ఇచ్చారని ఇదే అదునుగా రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఇక్కడ రైస్ మిల్లర్ కు సంబంధించిన యాజమాన్యం ఏ ఒక్కరూ లేకపోవడం గమనార్ధం దీంతో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి రైస్ మిల్ యాజమాన్యానికి ఫోన్ ద్వారా రైతు సమస్యల గురించి చెయ్యవద్దని , రైతుల వద్ద నుండి ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలని లేనిచో కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలియజేశారు.

## భారతదేశ కులగణనపై కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చరితాత్మకం



కల్వకుర్తి ఊర్కొండ మే 2 వార్త మిర్రర్ ప్రతినిధి:- స్వతంత్ర భారతదేశంలో 48 ఏళ్లు ఈ దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడు బీసీల జనగణన చేపట్టలేదు.అణగారిన వర్గాలకు ఛాంపియన్ అని చెప్పి బీసీ ఎస్సీ ఎస్టీల ఓట్లు కొల్లగొట్టారు. అధికారంలో ఉన్నప్పుడు చేయకుండా ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత మొసలికన్నీరు కారుస్తున్నారు. బీజేపీ 2014 లో ఒక ఓబీసీ బిడ్డను ప్రధానమంత్రిని చేసింది.కేంద్ర మంత్రివర్గంలో 27 మంది ఓబీసీలను,12 మంది ఎస్సీలను, 8 మంది ఎస్టీలను, 5 మంది మైనారిటీలకు స్థానం కల్పించారు.60 శాతం మంది ఓబీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు మంత్రివర్గంలో స్థానం కల్పించి గౌరవం ఇచ్చారు.2014 లో ఒక దళిత బిడ్డను 2021 లో ఆదివాసి అడవి బిడ్డను రాష్ట్రపతులను చేసిన ఘనత కూడా భారతీయ జనతా పార్టీకి దక్కుతుంది.మొసలికన్నీరు కార్చే కాంగ్రెస్ కి చెంపపెట్టు లాగా దేశంలో కులగణన చేపట్టనుంది.ఇది హర్షణీయం. ఓబీసీలకు గొప్ప గుర్తింపు. రాజకీయ సామాజిక విద్య ఉద్యోగాల పరంగా ఓబీసీలకు అవకాశాలు మరింత పెరుగుతాయి. కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము. మోదీ గారికి మంత్రులకు కృతజ్ఞతలు. భారతీయ జనతా పార్టీ మరియు నరేంద్ర మోడీ గారి ప్రభుత్వం ఒక్కటే అణగారిన వర్గాలకు అండగా ఉంటుందని తెలియజేశారు.

## ఉప్పుమడుగు సహకార సంఘం కార్యదర్శి పై వేటు




వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 2 : ధాన్యం కొనుగోళ్లలో అంశం లో నిర్లక్షంగా వ్యవహరిస్తున్న జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఉప్పు మడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యదర్శి తిరుపతి ని సస్పెండ్ చేస్తూ జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ గురువారం నాడు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సంఘం పాలక వర్గానికి ఆయన ఆదేశాలు జారీచేశారు. ఉప్పుమడుగు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కనీస సౌకర్యాలు కల్పించకపోవడం తో పాటు ధాన్యం కొనుగోళ్లు కు సంబంధించి హమాలీలను ఏర్పాటు చేయకపోవడం తో వీరాపుర్ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యం లో వీరాపుర్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్, రాయికల్ తహసీల్దార్ ఖయ్యూం, డి టీ గణేష్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ సాయి కుమార్ లు గురువారం సందర్శించి ధాన్యం కొనుగోళ్లు చేపడతామని తెలిపారు.

## బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌కు వెంటనే చైర్మన్ తో పాటు కమిటీ ఏర్పాటు చేయాలి

ఎల్బీనగర్, 2 మే: బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు ఇప్పటి వరకు చైర్మన్ తో కూడిన కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం బాధాకరమని బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష,కార్యదర్శులు పోచంపల్లి శ్రీధర్ రావు, నందిరాజు లక్ష్మీనారాయణలు చెప్పారు. పరిషత్ యిచ్చిన భరోసా మీద విదేశీ విద్యలో ఉన్న విద్యార్థులకు ఇంత వరకు రెండవ సంవత్సరానికి ఆర్థిక సహాయం అందలేదని గుర్తు చేశారు.ఇతర స్కీములన్నీ మరుగున పడిపోయాయని, కొద్దో గొప్పో నిధులు మంజూరయినా పెండింగ్ లో ఉన్న దరఖాస్తుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్నట్లు తెలుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు స్థానిక బ్రాహ్మణ సంఘాలను సంప్రదించినా సంఘాలు వారి దగ్గర కూడా సరయిన సమాచారం లేదని, ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిపోయినా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ కు ఇంతవరకు చైర్మన్ నియమించక పోవటం శోచనీయమన్నారు. ఇదే విషయమై పలు బ్రాహ్మణ సంఘాల నాయకులు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లటం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి పరిషత్ పరిపుష్టి చేకూర్చే విధంగా ఒక కమిటీని వేసి తగిన నిధులు మంజూరు చేయాలని బ్రాహ్మణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు పోంచంపల్లి శ్రీధర్ రావు, నందిరాజు లక్ష్మీనారాయణ లు కోరారు.

## ఓయూ ఎన్ జిఓఎస్ అధ్యక్షుడుగా జి.శంకరయ్య



సికింద్రాబాద్, వార్త మిర్రర్ మే 2: ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎన్ జి ఓ ఎస్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్తపేట భీమయ్య పదవీ విరమణ చేసిన నేపథ్యంలో నూతన అధ్యక్షుడిగా ఓయూ గెస్ట్ హౌస్ లో సూపరింటెండెంట్ గా, ఉపాధ్యక్షుడు గా పనిచేస్తున్న అసోసియేషన్ గుమ్మకొండ శంకరయ్య అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నిక చేసి ఓయూ రిజిస్ట్రార్ ప్రొ.జి. నరేష్ రెడ్డి లిఖితపూర్వకంగా లేఖను అందజేశా రు. అనంతరం రిజిస్ట్రార్ నూతన అధ్యక్షు డికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ నుండి ఎస్. విజయ్ కుమార్ పదవీ విరమణ చేసిన సందర్భంగా సంఘం ప్రస్తుత ఆర్గనై జింగ్ సెకరేటరీగా పనిచేస్తున్నగా పనిచేస్తు న్నఅబ్దుల్ జలీల్ టెక్నికల్ స్టాఫ్ అసోసియే షన్ ప్రదాన కార్యదర్శి ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. వీరిని గురువారం మూడు ఓయూ బోధనేతర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. వీరికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఆడపడుచులకు అండగా రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్

కల్వకుర్తి ఏప్రిల్ 2 వార్త మిర్రర్ ప్రతినిధి :- కడ్తాల్లోనే పేద ప్రజలకు సేవలు అందిస్తున్న ట్రస్ట్ ఏదైనా ఉందంటే అది జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అని చెప్పుకోవచ్చు. ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ నిరంతరం ప్రజాసేవ చేస్తూ ప్రజలతోనే మమేకమవుతూ వారికి ఏ కష్టం వచ్చినా తన సొంత కష్టంగా భావించి ట్రస్టు ద్వారా అనేక పేద ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారు. జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అనేది పేద ప్రజలకు అండగా ఉంటుందనే భరోసాను కల్పిస్తున్నారు. పేదింటి టి ఆడపిల్లల పెళ్లిలకు మేనమామ కట్నం కింద 21000 తో పాటు పట్టుచీరను కానుకగా అందిస్తున్నారు. తాజాగా కడ్తాల్ మండలం సాలార్పూర్ గ్రామానికి చెందిన నినావత్ అనిత చందర్ దంపతుల కుమార్తె స్వాతి వివాహానికి 21000 రూపాయల ఆర్థిక సాయంతో పాటు పట్టుచీరను కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ మాజీ ఎంపీపీ సువాలి పంతు మాజీ ఎంపీటీసీ ప్రియా రమేష్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ మాజీ డైరెక్టర్ లయక్ అలీ నాయకులు జైపాల్ గోపాల్ అంజి శ్రీకాంత్ బన్సీ దాస్య మల్లేష్ రాజు నాయకులు తదితరులు పాల్గొన్నారు

### జోనల్ కమీషనర్ హేమంత్ సహేదియోరావును

## మర్యాదపూర్వకంగా కలిసిన ఉప కమీషనర్ పి.మోహన్‌రెడ్డి



చందా నాగర్ వార్త మిర్రర్ : చందానగర్ సర్కిల్ -21 : శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ గా హేమంత్ సహేదియో రావు బాధ్యతల స్వీకరించిన సందర్భంగా చందా నగర్ సర్కిల్ ఉప కమీషనర్ పి. మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలొ ఏసీపి నాగి రెడ్డి , ఏఎంసి ఎమ్. విజయ్ కుమార్ , టాక్స్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్ లు పాల్గొన్నారు.



## బంగారం లాక్కుని తల్లిని దట్టమైన అడవిలో వదిలేసి వెళ్లిన కూతురు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 2 : నవ మాసాలు మోసి, కని పెంచిన కూతురు బాగుండాలని కోరుకుంది ఆ వృద్ధురాలు. వృద్ధాప్యంలో బిడ్డ తనకు ఆసరాగా ఉంటుంది అనుకుంది. కానీ.. కూతురు మాత్రం తల్లి ప్రేమ, వాత్యల్యం కంటే డబ్బే ముఖ్యమని భావించి కర్కషంగా ప్రవర్తించింది. తల్లి వద్ద ఉన్న బంగారాన్ని లాక్కుని.. ఆమెను దట్టమైన అడవిలో తల్లిని వదిలేసింది. తాను ఎక్కడ ఉన్నానో తెలియక ఆ వృద్ధురాలు రెండు రోజులుగా తిండితిప్పలు లేక అపస్మారక స్థితికి చేరుకున్న ఘటన జగిత్యాల జిల్లాలో చోటుచేసుకుంది. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇస్లాంపురా వీధిలో నివాసముంటున్న బుధవ్వ, ఈశ్వరి తల్లీ కూతుళ్లు. నానా కష్టాలు పడి కూతుర్ని పెంచి పెద్ద చేసింది తల్లి. అయితే గత రెండు రోజుల క్రితం ఈశ్వరికి తల్లిపై ఉన్న బంగారు ఆభరణాలపై కన్ను పడింది. ఎలాగైనా ఆ బంగారం చేజిక్కించుకోవాలని ఉద్దేశంతో గొల్లపల్లి మండలం శ్రీరాముల పల్లె గ్రామ శివారులోని దట్టమైన అడవి వద్దకు తల్లిన తీసుకెళ్లింది. అక్కడ బుధవ్వ మెడ నుంచి బంగారు ఆభరణాలను లాగేసింది కూతురు. దట్టమైన అడవిలో వదిలేసి కనిపించకుండా వెళ్లిపోయింది. అసలు తాను ఎక్కడ ఉందో తెలియలేని బుధవ్వ అదే ప్రాంతంలో గత రెండు రోజులుగా తిరుగుతూ తిండి తిప్పలు నీరు లేక అపస్మారక స్థితికి చేరుకుంది. అటుగా వెళుతున్న యువకులు ఆమెను గమనించి జిల్లా సంక్షేమ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే శ్రీరాముల పల్లెలోని సఖి కేంద్రానికి ఆమెను తరలించారు. అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బుధవ్వ పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసింది. జీవిత చరమాంకంలో తల్లిని సాకాల్సిన బిడ్డ.. తల్లి పట్ల ఇంత కర్కశంగా వ్యవహరించడంపై అందరూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.